## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ కె.హిమబిందు

**అనంతగిరి,అక్టోబర్ 17,ఆంధ్రప్రభ:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అనంతగిరి తహశీల్దార్ కె.హిమబిందు అన్నారు.అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు.అనంతరం రైతులను ఉద్దేశిస్తూ ఆమె మాట్లాడుతూ దళారీ వ్యవస్థను అరికట్టందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ కు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెల్లబల్లి సొసైటీ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ కొల్లు వీరయ్య,సిఈవో కొల్లు ప్రభాకర్ రావు,ఏఈవో అన్వేష్,కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ మోతుకూరి రాజారావు,డైరెక్టర్ బడేటి అంజయ్య,రైతులు కొల్లు సుబ్బారావు, బుర్రా చిన వెంకన్న,గూడపురి వున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా

**కోదాడ, అక్టోబర్ 17 ( ఆంధ్ర ప్రభ)** : ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడే ఏకైక యూనియన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అని తెలంగాణ రాష్ట్ర రథసారథి రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా అన్నారు, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం శుక్రవారం పట్టణంలో యూనియన్ నాయకులు నాదెళ్ళ బాలకృష్ణ నివాస గృహములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ముందుండి అనేక ఉద్యమాలు నిర్వహించి పరిష్కరించేందుకు విజయం సాధించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ వెంకటకృష్ణ, కే వేణు, జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, నాదేళ్ల బాలకృష్ణ, యాదగిరి నాయుడు, జి నర్సింహారెడ్డి, వీరేపల్లి మధుసూదన్ రావు, కే వెంకటేశ్వర్లు, ఎన్ వెంకటయ్య, వీ సోమయ్య, సిహెచ్ రవిబాబు, కే శిరీష, వెంకటనారాయణ, ఎన్ దయాకర్రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అలాయ్, బలాయ్.




వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అలాయ్, బలాయ్.

**కోదాడ అర్బన్: అక్టోబర్ 17(ఆంధ్రప్రభ).** వాసవి క్లబ్, కోదాడ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వాసవి క్లబ్ కోదాడ పూర్వాధ్యక్షుల సన్మానం , అలయ్ భలయ్ కార్యక్రమాన్ని ప్రస్తుత అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు నివాసం వద్ద నిర్వహించి పూర్వాధ్యక్షులు చల్లా విజయశేఖర్ ,జగిని ప్రసాద్,చల్లా లక్ష్మి నరసయ్య మరియు ఇమ్మడి సతీష్ లను సేకు శ్రీనివాస రావు శాలువాలతో సన్మానించి వారికీ స్వీట్స్ అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు,సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటిప్రసాద్,డీపీవో బండారు శ్రీనివాసరావు,వైస్ ప్రెసిడెంట్స్ చిత్తలూరి భాస్కర్ ,గుడుగుంట్ల సాయి ,వాసవి క్లబ్ గౌరవ సలహాదారులు సేకు రమేష్ ,పలువురు వాసవియన్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది .

# నేరాల నియంత్రణకు కృషి చేయాలి : ఎస్పీ

**అనంతగిరి,అక్టోబరు 17,ఆంధ్రప్రభ:** నేరాల నియంత్రణకు కృషి చేస్తూ,సైబర్ నేరాలపై గ్రామాలలో అవగాహన కల్పించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా పోలీసు సిబ్బందికి సూచించారు.శుక్రవారం మండల పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ నవీన్ కుమార్ కు,పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దుతో పాటు ఖమ్మం జిల్లా సరిహద్దు కావడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు.ఆయన వెంట స్థానిక ఎస్ఐ నవీన్ కుమార్ ఉన్నారు.



నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎస్పీ

# బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

**అనంతగిరి,అక్టోబర్ 17, ఆంధ్రప్రభ:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు నేడు తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలూ సహకరించాలని అనంతగిరి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి ఓ ప్రకటన లో తెలిపారు.రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ,కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు,కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు కూడా బంద్‌లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్ అని అన్నారు.42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటాలు ఆగవని,మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



నల్ల భూపాల్ రెడ్డి



చింతా బాబు మాదిగ.



కస్తూరి రాములు

**కోదాడ అర్బన్ :** బీసీ రిజర్వేషన్ 42 అమలు కై. మేడి పాపన్న మాదిగ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు జరగబోయే బీసీల పిలుపు రాష్ట్ర బంద్ కు.. ఎమ్మార్పీఎస్ తెలంగాణ పక్షాన మద్దతు తెలుపుతూ అదే విధంగా బీసీ రిజర్వేషన్ అమలకై ఎమ్మార్పీఎస్ తెలంగాణ పూర్తిగా బీసీలకు పక్షాన నిలబడతామని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మద్దతు తెలిపి నారు. బంద్ కార్యక్రమంలో ఎ మ్మా ర్పీఎస్ అనుబంధ సంఘాలు పా ల్గొని విజయవంతం చేయాలని చింతా బాబు మాదిగ కోరారు.

**కోదాడ అర్బన్ :** మా వాటా మాకు కావాలి, మేము ఎవ రికీ వ్యతిరేకం వ్యతిరేకం కాదునినదిస్తూ రాష్ట్రవ్యాప్తంగా శనివారం జరిగే బీసీ బంద్ కు అన్ని వర్గాలు , రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతునిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షముగా పాల్గొనాలని బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కోదాడలో విలేకరులతో మాట్లాడారు. 78 ఏళ్లలో బీసీలకు రాజ్యాధికారం లభించలేదని, సామాజిక న్యాయం జరగాలంటే కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారం లభించేందుకు సంపూర్ణ మద్దతుని ఇవ్వాలని రాములు కోరారు. ఇప్పటికే బీసీలు విద్యా, ఉద్యోగ రంగాలలో వెనుకబడి వెనుకబడి ఉన్నారని ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ సుధీర్

**నడిగూడెం :అక్టోబర్ 17(ఆంధ్రప్రభ)** ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యో గం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపత మ్మ సుధీర్ అన్నారు.శుక్రవారం మండల కేం ద్రంలో నడిగూడెం పిఏసిఎస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకము ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభిం చారు.ఈ సం దర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మొద్దని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి, సన్న రకాలకు కింటాకు 500 బోనస్ పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో గ్రేడ్ ఎ రకం ధాన్యం కిం టాకు 2389 రూపాయలు,సాధారణ రకము ధాన్యం కింటాకు 2369 రూపాయలకు కొనుగోలు చేస్తుందని,తేమ శాతం 17 ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీ డీవో మల్సూర్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ కొల్లు రామా రావు,ఎస్సై జి అజయ్ కు మార్,ఆర్ఐ లు గోపాలరావు,మల్సూర్,ఏఈఓ పిచ్చయ్య, డైరెక్టర్ బీరవల్లి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గుండు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయ కులు దున్నా శ్రీనివాస్, నాగరాజ్, కత్తి విజయ్,శ్రీరాముల శ్రీనివాస్,కాసాని గోపీనాథ్, కుంభజడ నరేష్,సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,రైతులు పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మునగాల ,అక్టోబర్ 17, ఆంధ్రప్రభ** :రైతుల సౌకర్యం కోసమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తాసిల్దార్ సరిత అన్నారు. మండల పరిధి లోని బరాకత్ గూడెంలో మునగాల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు పండించిన పంట అమ్మటంలో రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. పండించిన పంటలో తేమ శాతం లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రైతుకు బోనస్ కూడా అందం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కందిబండ. సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ , ఏఓ బి. రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల. జైపాల్ రెడ్డి సొసైటీ సీఈవో రాజుల .బసవయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942518157 | కస్తూరి ఎస్ కుమార్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్